# భార్యల సమ్మె

ఓరోజు సాయంకాలం మా మేనత్త నెత్తిమీద హఠాత్తుగా నీళ్ళకుండ పగిలింది. ఆ నీరు అంతలోనే మా వూరు వీథులగుండా మురికినీటి కాల్వలు కట్టింది. ఊరు వూరంతా నిలువు కనులతో నిలువు ప్రతిమవలె నిల్చిపోయింది.

సంఘటన స్వల్పమైందే! మా మామయ్య ఆ సాయంకాలం చెన్న కేశవ దేవాలయ మంటపంమీద చీట్లపేక ఆడి, పదీ - ఇరవై పైసల ఆటలో నూటపాతిక రూపాయల రొక్కం పోగొట్టుకొని ఎనభై రూపాయల వరకు "గాత్రం పలికి పైపంచ దులుపుకొని, నాలుక వెచ్చబడగా, కరకర లాడే కోపంతో రయ్యిన ఇంటికివచ్చాడు. మా అత్తయ్య ఆఫీసునుంచి ఇంటికి రాలేదు. అంటే మహిళామండలి ఆఫీసు నుంచి. రెండేళ్ళక్రితం మా వూళ్ళో ఏర్పడిన కమలా నెహ్రూ మహిళామండలికి మా అత్తయ్య కార్యదర్శిని!

మా మామయ్య కత్తులూ, కటార్లు, కారాలూ మిరియాలు నూరుతున్నాడు. మగవాడు ఇంటికి వచ్చేప్పటికి ఆడది ఇంట్లో లేకపోతే - ఇంకా ఆ కొంప దేనికి! ఆ ఇల్లాలు దేనికి! అనుకుంటూవుండగానే మా అత్తయ్య ఆఫీసునుంచి "వానిటీ బాగ్" ను గాలిలో వూపుకుంటూ, పూలగంప నెత్తిన బెట్టుకొచ్చినట్టుగా చిరునవ్వు నవ్వుతూ వచ్చింది.

ఆమె కుడిపాదం గడపను తాకగానే "ఎక్కడికెళ్లావ్!" అన్నాడు మా మామయ్య ఆంబోతు కాలుదువ్వి రంకెవేసినట్టుగా.

"మహిళా మండలికి స్వంతభవనం కట్టేనిమిత్తం చందాలకోసం ఊళ్ళో తిరుగుతున్నాం" అన్నది మా అత్తయ్య.

"అఘోరించలేకపోయావ్! ఇల్లువొదిలిపెట్టి వీధులంట తిరుగుతున్నావా — బోడ్డుకు మసిరాసుకుని కూర్చున్న ఆడదానివలె" అన్నాడు మా మామయ్య చిరచిర లాడుతూ.

"మీరు తిరగడంలేదూ!" అన్నది మా అత్తయ్య మాటకు మాటగా, మహిళామండలి కార్యదర్శియైనప్పుడునుంచీ అంతకు ముందు ఆకుచాటు పిందెలావుండే మా అత్తయ్య ఆకులో మిడితయింది. ఈ పురుషుల అహంకారానికీ, దౌర్జన్యానికీ, అక్రమానికీ, అన్యాయానికీ మోసానికీ - దృఢంగా నిలబడి దీక్షగా ఎదుర్కోవాలని ఆమె ఎన్నికరోజున నిర్ణయించుకుంది.

"నా మాటకు ఎదురుచెబుతావా, భడవా!" అంటూ మా మామయ్య అమాంతంగా ఆమెజుట్టు పట్టుకొని, మెడవంచి,

ఫెడీ ఫెడీమని నాలుగు గుద్దులువేసి - ఆ జుట్టు విడువకుండా "ఛా! దౌర్భాగ్యురాలా! నీ అబ్బత్తో చెప్పుకో!" అని చిగి రెట్టు పీకలాగ వీధిలోకి విసరివేశాడు. తలుపులు దభాల్న వేసుకున్నాడు.

అప్పుడే మా అత్తయ్య నెత్తిమీద నీటికుండ పగిలింది. ఆ దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన అమ్మలక్కలు రెప్పలు వాలని కన్నులతో ముక్కులమీద ముని వ్రేళ్ళు వేసుకుంటూ మా అత్తయ్యచుట్టూ చేరారు. ఇంటి ముందున్న వేపచెట్టు క్రింద జుత్తువిరబోసుకొని మా అత్తయ్య అశోకవనం క్రిందున్న సీతమ్మ తల్లివలె కూర్చున్నది.

కమలా నెహ్రూ మహిళామండలి కార్యదర్శియైన వనజాక్షమ్మను భర్త తిట్టికొట్టి జుత్తుపట్టుకొని బజారు కీడ్చి — మహిళా లోకానికే ఘోరమైన అవమానం కలిగించాడని తెలుసుకొని మా వూరి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు భార్య, మహిళా మండలి అధ్యక్షురాలడైన హనుమాయమ్మ మహిళా మండలి సభ్యురాండ్రయినయాభై అయిదు మందినీ వెంట బెట్టుకుని హుటాహుటీని ఆ ప్రదేశానికి వచ్చింది. చిన్నసభ దీర్చింది.

స్త్రీ జాతికి జరుగుతున్న అవమానాన్ని, హింసను, అన్యాయాన్ని, దౌర్జన్యాన్ని ఇప్పుడు మీరు ప్రత్యక్షంగా చూశారు. ఇంతకంటె దారుణం మరొకటుండదు. ఈ రాకెట్ల

యుగంలో కూడా స్త్రీని గౌరవించడం, పూజించడం చేతగాని పురుషులకు చక్కగా బుద్ధిచెప్పాలి. స్త్రీలంతా ఒకటై అకుంఠిత దీక్షతో పురుషుల దౌర్జన్య హింసా కాండను ప్రతిఘటించాలి. వనజాక్షమ్మ ఉత్తమ సాధ్వీలలామ. అన్నం పున్నం ఎరగని అమాయకురాలు. ఆమెకు నేడు జరిగిన అవమానం ఈ గ్రామంలో, ముఖ్యంగా మన మహిళా సమాజంలో ఏ స్త్రీ సహించరాదు. ఆమె భర్తచేత క్షమాపణ చెప్పించి, ఆమెను స్వయంగా ఇంట్లోకి తీసుకు వెళ్ళేట్టు చేయాలి, అప్పుడుగాని ఆమెకూ మన స్త్రీ జాతికీ జరిగిన అవమానంతొలగిపోదు అని ఉపన్యసించింది అధ్యక్షురాలి పిలుపునందుకొని ఎక్కడపని అక్కడ వదిలేసి ఆదరాబాదరా వచ్చిన స్త్రీలంతా 'అంతే అంతే'' "అంటూ'' ఇందిరా గాంధికి, హనుమాయమ్మకు "జై"లు కొట్టారు.

ఆ సభకు చాలమంది మగ మహారాజులు కూడా వచ్చారు. హనుమాయమ్మ చేసిన తీవ్రమైన ఉపన్యాసానికి నీటి బుడగ పేలినట్టు తుస్కారంగా నవ్వుకున్నారు.

మునిమాపు తలెత్తి చూసింది.

స్త్రీలంతా రహస్య సమాలోచనలు చేశారు. వనజాక్షమ్మ వేపచెట్టుక్రింద కూర్చుంది. ఆమె నిరాహారదీక్ష బూనింది. వెంటనే ఓ పంచాయతీబోర్డు మెంబరు భార్య ఓ అట్టముక్కమీద "భర్త దౌర్జన్యానికి బలియైన భార్య నిరహారదీక్ష'' అని వ్రాసికొచ్చి వేపచెట్టు కొమ్మకు వ్రేలాడగట్టింది.

ఆ రాత్రి మహిళామండలి సభ్యురాండ్రైన యాభై అయిదు గృహాల్లోని వంట గదులలో అగ్గిపుల్లలు వెలగలేదు. పొయ్యిలలో బూడిద ఎత్తలేదు. "వనజాక్షమ్మకు సానుభూతిగా, మగవారి దౌర్జన్యాలకు నిరసనగా మేమంతా వంట చేయకుండా సమ్మె చేస్తున్నాం" అన్నారు ఏక కంఠంగా తమ తమ భర్తలు వేసిన ప్రశ్నలకు. ఆ భర్తలంతా తెల్ల మొహాలు వేశారు. కొంతమంది తమ భార్యల్ని బెదిరించారు. మరికొంత మంది బ్రతిమిలాడారు. ఇంకా కొంతమంది కొట్టబోయారు. అయినా సమ్మె చేస్తున్న ఆ భార్యలు రవ్వంతైనా జంకలేదు. పైగా తమ భర్తలకు సలహాలిచ్చారు. ''మీరంతా ఆ వనజాక్షమ్మ మొగుడి దగ్గరకెళ్ళి మొత్తుకోండి. క్షమాపణ చెప్పుకోమని ప్రార్థించండి."

కొంతమంది భర్తలు, "ఆడవాళ్ళైనా వంటచేసేది! మేం మాత్రం చేయలేమా !" అన్న ధీమాతో చేతుల్ని ఎర్రగా కాల్చుకున్నారు. మరికొంతమంది హోటళ్ళకెళ్ళి చద్ది సరుకును స్వాహా చేశారు. ఇంకా కొంతమంది వంట్టొచ్చిన మగవాళ్ళు వంటజేసి తాము తిని భార్యల చేత తినిపించారు.

ఆ రాత్రి గడిచింది, మా అత్తయ్య వేపచెట్టు క్రిందే పడుకుంది పచ్చి మంచినీళ్ళుకూడా ముట్టకుండా, ఇద్దరు స్త్రీలు కూడా వేపచెట్టుక్రిందే జాగారం చేశారు ఓ పెట్రోమాక్స్ లైటు పెట్టుకొని. మా మామయ్య వీధి తలుపులు తెరువలేదు.

ఆ మరునాడు ఉదయం తాము సమ్మెను మూడు రోజులపాటు పొడుగించినట్లు మహిళామండలి సభ్యులు తెలియ బర్చారు. ఆ మూడు రోజుల్లో సమస్య పరిష్కరించబడకపోయి నట్లయితే, నిరవధికంగా సమ్మెను కొనసాగించవలసి వుంటుం దనికూడా ప్రకటించారు. మగవారి గుండెల్లో బండరాళ్ళు దొర్లాయి. వెంటనే పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ ఇంట్లో ఇరవైమంది మగవాళ్లు సమావేశమై అందరు కలిసి మా మామయ్యను ప్రార్థించి, బ్రతిమిలాడి, ఒప్పించడానికి నిర్ణ యించుకున్నారు. గ్రామం ఆరోగ్యాన్ని కాంక్షించి వెంటనే అతని దగ్గరకు గుంపుగా వెళ్ళారు పంచాయతీబోర్డు ప్రసిడెంటు నాయకత్వాన.

మా మామయ్య ససేమిరా వీల్లేదన్నాడు. "నా కాలి క్రింద అరిగిన చెప్పులా పడివుండే ఆడదానికి నేను క్షమాపణ చెప్పుకోవడమా? కలలోకూడా జరగదు" అన్నాడు కఠి నంగా.

ఎవరెన్ని సలహాలిచ్చినా మా మామయ్య పెడచెవిన బెట్టాడు. ఆడదాని క్రింద లొంగివుండడం తమ ఇంటివంశం కాదన్నాడు. ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటిపెనకాల బావిలోపడి చనిపోయిన వానితో సమానమన్నాడు.

ఆరోజుకూడ భార్యల సమ్మె నిరాటంకంగా సాగింది. ఊళ్లో ఓవింత వాతావరణం ఏర్పడింది. వేపచెట్టుక్రింద జనం వచ్చేపోయేవాళ్ళు కిపరీతంగా వుంటున్నారు. మా వూళ్ళో

శాస్త్రుల సమ్మె జరుగుతోందని ప్రక్క గ్రామాలలోకి ప్రబలంగా ప్రాకింది. కొంతమంది ఆసక్తిపరులు శ్రమ అనకుండా వచ్చి చూచి వెడుతున్నారు. బస్తీనుంచి ఒక పత్రికా విలేఖరి కూడావచ్చి, ఆ వింతను చూచి వెళ్ళాడు. ఈ వార్త మరునాడు పత్రికల్లోకూడా పడుతుందని దేశం మొత్తానికి తెలియజేయ బడుతుందని మా వాళ్ళ ఊహాగానాలు బయలుదేరాయి. ఊళ్ళో పెద్దమనుష్యులకు ఈ సమస్య అత్యవసర పరిస్థితిని కల్పించింది, సాంఘికమైన భావప్రాంతులను రెకెత్తించింది. మా మామయ్యను ఎల్లాగైనా చెప్పి, ఒప్పించి, ప్రాణ హానికి వాటిల్లపోని అసాధారణమైన ఉద్రిక్తతను తొలగించేందుకు కృషి చేస్తున్నారు.

ఆ రాత్రికూడా మా మామయ్య వైఖరిలో ఇసుమెత్తు మార్పు రాలేదు. వాన ముసురుకు బిగుసుకు పోయిన తోలు ముక్కగా బిర్రబిగుసుకు పోయాడు. ఆ రాత్రి వరకూడా స్త్రీలు వంటగదుల కేసి తిరిగిచూడలేదు.

ఒక్కరోజుకే వేపచెట్టుక్రింద నిరాహారదీక్ష బూనిన మా మేనత్త బరువు తీసినట్టుగా చప్పగా తీసిపోయింది. రెండువంద లకు రెండే పౌన్ల తక్కువ బరువుగల మా అత్తయ్య స్థూలకాయం సూక్ష్మమైంది. మొహం వాడిపోయింది. కళ్ళు పీక్కపోయినాయి. ఆకలిమంటను పళ్ళ బిగువుమధ్య చల్లార్చుకొనేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. తోటి సభ్యురాండ్రు ఆమెకు ధైర్యపు మందును పడుతున్నారు, అంతిమ విజయం తమదే

ఆ మరునాడు ఉదయం తాము సమ్మెను మూడు రోజులపాటు పొడుగించినట్లు మహిళామండలి సభ్యులు తెలియబర్చారు, ఆ మూడు రోజుల్లో సమస్య పరిష్కరించబడకపోయినట్లయితే, నిరవధికంగా సమ్మెను కొనసాగించవలసి వుంటుందనికూడా ప్రకటించారు. మగవారి గుండెల్లో బండరాళ్ళు దొర్లాయి. వెంటనే పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ ఇంట్లో ఇరవైమంది మగవాళ్లు సమావేశమై అందరు కలిసి మా మామయ్యను ప్రార్థించి, బ్రతిమిలాడి, ఒప్పించడానికి నిర్ణయించుకున్నారు. గ్రామం ఆరోగ్యాన్ని కాంక్షించి వెంటనే అతని దగ్గరకు గుంపుగా వెళ్ళారు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు నాయకత్వాన.

మా మామయ్య ససేమిరా వీల్లేదన్నాడు. "నా కాలి క్రింద అరిగిన చెప్పులా పడివుండే ఆడదానికి నేను క్షమాపణ చెప్పుకోవడమా! కలలోకూడా జరగదు" అన్నాడు కఠినంగా.

ఎవరెన్ని సలహాలిచ్చినా మా మామయ్య పెడచెవిన బెట్టాడు. ఆడదాని క్రింద లొంగివుండడం తమ ఇంటివనం కాదన్నాడు. ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల బావిలోపడి చనిపోయిన వానితో సమానమన్నాడు.

ఆరోజుకూడ భార్యల సమ్మె నిరాటంకంగా సాగింది. ఊళ్లో ఓవింత వాతావరణం ఏర్పడింది. వేపచెట్టుక్రింద జనం వచ్చేపోయేవాళ్ళు విపరీతంగా వుంటున్నారు. మా వూళ్ళో

శాస్త్రుల సమ్మె జరుగుతోందని ప్రత్యేక గ్రామాలలో త్వ రగా వ్యాపించింది. కొంతమంది ఆసక్తిపరులు ప్రత్యేకంగా వచ్చి చూచి వెడుతున్నారు. బస్తీనుంచి కూడ ప్రత్యేక కారు కూడా వచ్చి, ఆ వింతను చూచి వెళ్ళారు. ఈ వార్త పాకుతూనే పత్రికల్లో కూడా పడుతుందని దేశం మొత్తానికి తెలియజేయ బడుతుందని మా ప్రాంతీయ ఉద్యోగానాలు బహుళు జేశాయి. ఇంట్లో ఇద్దరమనుష్యులకు ఈ సమస్య అత్యవసరంగా ప్రతిష్టను కల్పించింది. సాంఘికమైన ధర్మగ్రంథాలను తిరగేస్తున్నారు. మా మామయ్యకు ఎల్లాగైనా చెప్పి, ఒప్పించి, గ్రామ ప్రజానీకం లోని అసాధారణమైన ఉద్రిక్తతను తొలగించేందుకు కృషి చేస్తున్నారు.

ఆ రాత్రికూడా మా మామయ్య వైఖరిలో ఏమీ మార్పు రాలేదు. వాన మునురుకు బిగుసుకు పోయిన తోలు ముక్కలాగా బిరబిగుసుకు పోయాడు. ఆ రాత్రి వరకూ కూడా స్త్రీలు వంటగదుల లేసి తిరిగిచూడ లేదు.

ఒక్కరోజులోనే వేపచెట్టుక్రింద నిరాహారదీక్ష బూనిన మా మేనత్త బరువు తీసినట్టుగా చప్పగా తీసిపోయింది. రెండువంద లకు రెండే పౌన్లు తక్కువ బరువుగల మా అత్తయ్య స్థూల కాయం సగాన్నమైంది. మొహం వాడిపోయింది. కళ్ళు పీక్కు పోయినాయి. ఆకలిమంటను పళ్ళ బిగువుమధ్య చల్లార్చుకోనేం దుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. తోటి సభ్యురాండ్రు ఆమెకు ధైర్యపు మందును పట్టుతున్నారు, అంతిమ విజయం తమదే

[illegible] వ్యాఖ్యానిస్తున్నారు. వాళ్ళంతా ఈ సమస్యను స్త్రీ జాతి పరువు ప్రతిష్ఠల క్రింద తీసుకున్నారు.

ఆ రాత్రి తొమ్మిదిన్నరకు మా అత్తయ్య ఆకలిబాధ [illegible] సొమ్మసిల్లి నిద్రకొరిగింది. ఆమె గతంలో ఏనాడు [illegible] ఇంతగా ఆకలిజ్వాలలకు గురిచేయలేదు. ఆమెకు తోడుగా పడుకున్న ఇద్దరు స్త్రీలుకూడా పదిగంటలకు నిద్ర పోయారు. వేపచెట్టు కొమ్మకు వ్రేలాడగట్టిన పెట్రోమాక్సు లైటు కళ్లు ఆర్పకుండా వెలుగుతోనే వుంది.

తొలికోడి కూసింది.

మలికోడి కూతకుముందే చెట్టుక్రింద మా అత్తయ్యకు తోడుగా పడుకున్న ఇద్దరు స్త్రీలు మేల్కొన్నారు. సంభ్రమాశ్చర్యాలతో చుట్టూ చూశారు. చాపమీద వనజాక్షమ్మ లేదు.

కళ్ళాపి జల్లిన ఇంటి ముంగిలిముందు వనజాక్షమ్మ ముగ్గు పెడుతున్నది. ఇంట్లో పనిమనిషి ఇడ్లీపిండి రుబ్బుతున్నది.

అదేమిటి! వనజాక్షమ్మ ఇంటికెప్పుడు వెళ్ళింది!

మా అత్తయ్య అర్ధరాత్రి ఇంటికి వెళ్ళిందన్న మాట ఊళ్లో వాయువేగంమీద ప్రాకింది, అందరూ ఆశ్చర్య చకితులైనారు.

ఆ ఉదయంతో మహిళామండలి సభ్యురాండ్ర సమ్మె పంచరుబడ్డ బెలూన్‌లా విచ్ఛిన్నమైంది. అందరూ అవజ్ఞతతో, కుంచించుకుపోయిన మొహాలతో తమ తమ వంట గదులను సత్వరం తెరిచారు.

"అదెలా జరిగింది?" అన్న ప్రశ్న అందరి మనస్సుల్లో-లోనూ ఇలా అంతర్గానిలా ఉండిపోయింది.

"అర్ధరాత్రి ఆయన కంతటికి ఆయనే వచ్చి నా కాళ్ళు పట్టుకొని బతిమాలాడు. భార్యాభర్తల మధ్య తగువు గొప్ప సమస్య కారాదు. నలుగురి నోళ్ళలో పడకూడదు. అని నిశ్చయంగా, గుట్టు చప్పుడు కాకుండా పరిష్కారమై పోవాలి. మన తగువు గ్రామంలో సంచలనం కలిగించింది. ప్రతిష్ఠల మాటకొస్తే పోయిందంటే - కుటుంబానికి అంతకంటే అప్రతిష్ఠ ఏముంటుంది ఆవేదనగా ఇద్దైనాడు. నాకు జాలివేసి ఇంటికి వెళ్ళాను" అన్నది మా అత్తయ్యను నేను అడగ్గా.

ఆమె మాటలపై నమ్మకం కాలేక మా మామయ్యనూ అడిగాను. "మామయ్యా! నువ్వేలాగిపోయి అత్తయ్య కాళ్ళు పట్టుకొని బతిమిలాడావా?"

"ఛీ, ఛీ, ఆడదాని కాళ్ళు పుచ్చుకోవాల్సిన ఖర్మేం కాలిందిరా! మా ఇంటిదనం, పరువు ప్రతిష్ఠలూ, సంప్రదాయం, అభిమానం నీకు తెలియనివి కావు. అదే ఆకలిబాధ ఓర్వలేక, నలుగురు నోళ్ళల్లోనూ నానలేక - అర్ధరాత్రి తలుపు తట్టి, ఇంట్లోకి జొరబడి, నా కాళ్ళపై బడి "తప్పు చేశాను క్షమించండి" అన్నది. జాలి కలిగి, "సరే, మంచిది" అని దగ్గరకు తీశాను" అన్నాడు మా మామయ్య కాలుతున్న సిగరెట్టును విసరి పంచపాళీలోకి విసరివేస్తూ.

పని నోళ్ళ వర్ణిస్తున్నారు. వాళ్ళంతా ఈ సమస్యను స్త్రీ జాతి పరువు ప్రతిష్ఠలక్రింద తీసుకున్నారు.

ఆ రాత్రి తొమ్మిదిన్నరకు మా అత్తయ్య ఆకలిబాధ తీర్చుకోక సొమ్మసిల్లి నిద్రకొరిగింది. ఆమె గతంలో ఏనాడు శరీరాన్ని ఇంతగా ఆకలిజ్వాలలకు గురిచేయలేదు. ఆమెకు తోడుగా పడుకున్న ఇద్దరు స్త్రీలుకూడా పదిగంటలకు నిద్ర పోయారు. వెలిచెట్టు కొమ్మకు వ్రేలాడగట్టిన పెట్రోమాక్సు లైటు కళ్లు ఆర్పకుండా వెలుగుతో నేవుంది.

తొలికోడి కూసింది.

మలికోడి కూతకుముందే చెట్టుక్రింద మా అత్తయ్యకు తోడుగా పడుకున్న ఇద్దరు స్త్రీలు మేల్కొన్నారు. సంభ్ర మాశ్చర్యాలతో చుట్టూ చూశారు. చాపమీదవనజాక్షమ్మ లేదు.

కళ్ళాపి జల్లిన ఇంటి మొల్లాముందు వనజాక్షమ్మ ముగ్గు వేస్తున్నది. ఇంట్లో పనిమనిషి ఇడ్లీపిండి రుబ్బుతున్నది.

ఆ దేమిటి! వనజాక్షమ్మ ఇంటికెప్పుడు వెళ్ళింది!

మా అత్తయ్య అర్ధరాత్రి ఇంటికి వెళ్ళిందన్న మాటఊళ్లో వాయువేగంమీద ప్రాకింది. అందరూఆశ్చర్య చకితులైనారు.

ఆ ఉదయంతో మహిళామండలి సభ్యురాండ్ర సమ్మె పంచరుబడ్డ బెలూన్‌లా విచ్ఛిన్నమైంది. అందరూ అవజ్ఞ తతో, కుంచించుకుపోయిన మొహాలతో తమ తమ వంట గడపలను సత్వరం తొక్కారు.

"ఇదెలా జరిగింది?" అన్న ప్రశ్న అందరి మనస్సుల్లో తొలుస్తూ అంతర్గాపిలా వుండిపోయింది.

"అర్ధరాత్రి ఆయన కంతటికి ఆయనే వచ్చి నా కాళ్ళు పుచ్చుకొని బతిమాలాడు. భార్యాభర్తల మధ్య తగువు గ్రామ సమస్య కారాదు. నలుగురి నోళ్లకు ఎక్కరాదు. అతి సున్నితంగా, గుట్టు చప్పుడు కాకుండా పరిష్కారమై పోవాలి. మన తగువు గ్రామంలో సంచలనం కలిగించి, ప్రతిష్ఠ దెబ్బతిని పోయిందంటే – కుటుంబానికి అంతకంటే అప్రతిష్ఠ వినాశనం ఉండదని దీనంగా ఇద్దైనాడు. నాకు జాలివేసి ఇంటికి వెళ్ళాను" అన్నది మా అత్తయ్యను నేను అడగ్గా.

ఆమె మాటలపై నమ్మకం చాలక మా మామయ్యను అడిగాను. "మామయ్యా! నువ్వే లొంగిపోయి అత్తయ్య కాళ్ళు పుచ్చుకొని బతిమిలాడావా?"

"ఛీ, ఛీ, ఆడదాని కాళ్ళు పుచ్చుకోవాల్సిన ఖర్మేం కాలిందిరా! మా ఇంటిదనం, పరువు ప్రతిష్ఠలూ, సంప్రదాయం, అభిమానం నీకు తెలియనివి కావు. అదే ఆకలిబాధ ఓర్వలేక, నలుగురి నోళ్ళల్లోనూ నానలేక – అర్ధరాత్రి తలుపు తట్టి, ఇంట్లోకి జొరబడి, నా కాళ్ళపై బడి "తప్పు చేశాను క్షమించండి" అన్నది. జాలి కలిగి, "సరే, మంచిది" అని దగ్గరకు తీశాను" అన్నాడు మా మామయ్య తాగుతున్న సిగరెట్టును విసరి పంచపాళీలోకి విసరివేస్తూ.